వెంకటయ్య సేవలు మరువలేము

కుటుంబానికి అండగా ఉంటాం: పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, సెప్టెంబర్ 22: ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య కుటుంబానికి అండగా ఉంటామని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పరిగిలోని కేఎన్‌ఆర్ గార్డెన్‌లో ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వెంకటయ్య ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ గొప్ప సేవలు చేశారని కొనియాడారు. సమ సమాజ నిర్మాణానికి తనవంతు కృషి చేశారని చెప్పారు. వెంకటయ్య మృతి తీరనిలోటని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి భీంభరత్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, బీఆర్ఎస్ నాయకులు ఆర్.ఆంజనేయులు, బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎర్రగడ్డపల్లికృష్ణ, హన్మంతు, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్, ఎంఈవో హరిశ్చంద్ర, మాల మహానాడు నియోజక వర్గ అధ్యక్షుడు వెంకటయ్య, పీఆర్‌టీయూ నాయకులు బుగ్గయ్య, వివిధ ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు మంచన్‌పల్లి శ్రీనివాస్, లఖ్నాపూర్ శ్రీనివాస్, కోళ్ల యాదయ్య, సయ్యద్‌పల్లి రాములు, శ్రావణ్‌కుమార్, వెంకటయ్య కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

30 ఏండ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

కులకచర్ల, సెప్టెంబర్ 22 : మండల పరిధిలోని పుట్టపహాడ్ శ్రీగురుదత్త ఫంక్షన్ హాల్‌లో పుట్టపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1994-95 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పుట్టపహాడ్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు.వారి పూర్వస్మృతులను గుర్తు చేసుకున్నారు. అ నాటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నాటి ఎంఈవోగా పనిచేసిన వెంకట్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



కూరగాయలు పరిశీలిస్తున్న ఎంఈవో హరిశ్చంద్ర

పరిగి, సెప్టెంబర్ 22: పదవ తరగతిలోఉత్తమ ఫలితాలు సాధించాలని పరిగి మండల విద్యాధికారి హరిశ్చంద్ర సూచించారు. పరిగి మైనారిటీ పాఠశాలను మండల విద్యాధికారి హరిశ్చంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం ఆహారం అందుతుందా లేదా తెలుసుకోవడంతోపాటు ఆహార పదార్థాలు, కూరగాయలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు గుర్తించి వారికి కావాల్సిన విద్యా నైపుణ్యాలను నేర్పించి మంచి ఫలితాలు సాధించాలన్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని చెప్పారు.

రైలు ఢీకొని మూడు మేకలు మృత్యువాత

మర్పల్లి, సెప్టెంబర్ 22: ప్రమాదవశాత్తు మూడు మేకలు మృతి చెందిన ఘటన ఆదివారం మర్పల్లిలో చోటుచేసుకుంది.. మండల కేంద్రానికి చెందిన దూదేకుల బాదుషా తన వద్ద ఉన్న మూడు మేకలను రోజు మాదిరిగా మేతమేపడానికి అడవికి తీసుకపోయాడు.. మేకలు మేత మేసుకుంటూ రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టడంతో మూడు మేకలు మృతి చెందినట్లు బాధితుడు బాదుషా తెలి పారు. సుమారుగా రూ.50 వేల నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు

WANTED
★ త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

రైతుల సహకారంతోనే సంఘం అభివృద్ధి

సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి

బంట్వారం, సెప్టెంబర్ 22: సహకార సంఘ సభ్యులు, రైతుల అండదండలతోనే సంఘం నేడు ఎంతో అభివృద్ధి చెందిందని పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సంఘం ఇంత అభివృద్ధి చెందిం దంటే అందుకు కారణం రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన రైతు ల సకారంతోనేనన్నారు. ఇప్పటికీ సుమారు రూ 2 కోట్ల లావాదేవీలతో సంఘం కొనసాగడం ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రతి రైతూ మన సంఘంలోనే రుణాలు తీసుకోవాలని, ఇతర బ్యాంకుల కన్నా మన సంఘంలోనే మంచి సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఇవే కాక గోల్డ్ రుణాలు సైతం రైతులకు అనుకూలంగానే ఇస్తున్నామన్నారు. జిల్లా సహకార సంఘం సమావేశంలో గ్రామీణ రైతుల సమస్యలపై చర్చించామన్నారు. భూమి విలువ రోజు రోజుకు పెరుగుతున్న దృష్ట్యా రుణపరిమితిని పెంచాలని కోరామన్నారు. అవ సరమైతే ఎకరాకు రూ మూడు నుంచి నాలుగు లక్షల వరకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరామన్నారు. ప్రస్తుతం మనకు ఒక గోదాం అవ సరం ఉందని, ఇందుకు ప్రతి పాదనలు పంపగా, మంజూరు చేశారని, త్వరలో నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుధాకర్‌గౌడ్, డైరెక్టర్లు సుదర్శన్‌రెడ్డి, సేవానాయక్, మధుసూదన్‌రెడ్డి, రాధాకృష్ణగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచారం వెంకటే శం, బీఆర్ఎస్ నాయకుడు ఖాజాపాషా, రైతులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

కొడంగల్, సెప్టెంబర్ 22: మండల పరిధిలోని పోచమ్మతండా పరిధిలోని మైసమ్మతండాకు మంజూరైన బీటీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. చాలా కాలంగా రోడ్డు సౌకర్యం లేక రెండు తండాల గిరిజనులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. గత ప్రభుత్వ సహకారంతో కొడంగల్ నుంచి పోచమ్మతండా వరకు బీటీ రోడ్డు మంజూరు కాగా మధ్యలో ఫారెస్టు ప్రాంతం కావడంతో కొంత వరకు బీటీ రోడ్డు ఏర్పడి తండా వాసులకు రోడ్డు సౌకర్యాలు మెరుగుపడ్డాయని, అదేవిధంగా పోచమ్మతండా నుంచి మైసమ్మతండాకు వెళ్లే దారిలో వాగు ఉండటంతో రెండు తండాల వాసులం తీవ్ర ఇబ్బందులు పడినట్లు తెలిపారు. గత ప్రభుత్వం రూ.50లక్షలు మంజూరుతో వాగుపై వంతెన నిర్మాణం చేపట్టిందని, నేడు ఏ కాలంలోనైనా రెండు తండాల వాళ్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణాలు కొనసాగిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. కాగా పోచమ్మతండా బ్రిడ్జి నుంచి మైసమ్మతండా వరకు రోడ్డు సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం మైసమ్మతండాకు వెళ్లేందకు ఇబ్బందులు ఉండేవని, నేడు రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ఆ సమస్య కాస్త తీరిపోయిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.1కోటి 50లక్షల మంజూరుతో బీటీ రోడ్డు పనులు మంజూరు కాబడి, ఆదివారం పనులు ప్రారంభం కాబడ్డాయి. దీంతో రెండు తండాల ప్రజలు పూర్తి స్థాయి రోడ్డు సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్‌తో పాటు తండా వాసులు పాల్గొన్నారు.

మహిళ మెడలోంచి..

పుస్తెలతాడుచోరీ

వికారాబాద్, సెప్టెంబర్ 22 : మహిళ మెడలోంచి పుస్తెల తాడును దొంగలించిన ఘటన వికారాబాద్ పట్టణంలో ఆదివారం జరిగింది. వికారాబాద్ సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ పట్టణంలోని శివరాంనగర్ కాలనీలో విద్యావతి అనే మహిళా కిరాణా షాపు నడుపుకొంటున్నది. ఆదివారం ఓ వ్యక్తి దుకాణానికి వచ్చి సిగరెట్ కావాలని అడుగగా ఆమె సిగరెట్ ఇచ్చే సమయంలో మెడలోంచి పుస్తెల తాడును(రెండున్నర తులాలు) తెంపుకొని మరో వ్యక్తి బైక్‌పై పారిపోయారు. విషయం తెలుసుకుని సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

కులకచర్ల: మండల కేంద్రంలోని ఎస్‌బీఐ సమీపంలో దుకాణం దగ్గరకు వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు మంచినీళ్ల బాటిల్ ఇవ్వమని అడిగారు. కొద్ది సేపటికే మళ్లీ సిగరెట్ ఇవ్వాలని కోరగా ఆమె దుకాణంలో నుంచి తీసుకువచ్చి వ్యక్తికి ఇస్తున్న సమయంలో ఒక దొంగ ఆమె మెడలోని బంగారు గొలుసును లాగగా అది తెగిపోగా ఆమె చేతిలో పడింది. వెంటనే అప్ర మత్త మైన దొంగలు అక్కడి నుంచి వెంటనే స్కూటీపై పారిపోయారు. బాధితురాలు రత్నమాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి తెలిపారు.

అనూషను ఆదర్శంగా తీసుకోవాలి



అనూషను సన్మానిస్తున్న సేవాలాల్ సేనా పరిగి నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్ నాయక్

కులకచర్ల, సెప్టెంబర్ 22 : పేద గిరిజన కుటుంబంలో పుట్టిన అనూష ఎస్సైగా ఎంపిక కావడం అభినందనీయమని సేవాలాల్ సేనా పరిగి నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్‌నాయక్ అన్నారు. ఆదివారం కులకచర్ల మండల పరిధిలోని బండమీది తండా గ్రామ పంచాయతీకి చెందిన అనూష ఎస్సైగా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకొని గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో సేవాలాల్ సేనా సమితి సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనూషాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కులకచర్ల, సెప్టెంబర్ 22 : కులకచర్ల మండల కేంద్రంలో నిర్మిస్తున్న శివాలయం నిర్మాణానికి ఆదివారం డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డిభారతమ్మ దంపతులు రూ. 20వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆనందం, గ్రామస్తులు ఈశ్వరయ్య, ప్రకాశ్, శ్రీశైలం, వినోద్, శివసంతోష్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో

ఇద్దరికి తీవ్రగాయాలు

యాలాల, సెప్టెంబర్ 22: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన తాండూరు పట్టణంలో ఆదివారం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... తాండూరు మండలం గోనూరు గ్రామానికి చెందిన నరేందర్ తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలోని గురుకుల పాఠశాలలో చదువుతున్న తన కుమారుడు తుకారామ్‌ను ఆదివారం సెలవు దినం కావడంతో గ్రామా నికి తీసుకువెళ్లే క్రమంలో పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పైకి రాగానే వెనుక నుంచి మరో బైక్ వేగంగా ఢీ కొట్టడంతో అతను ముందు ఉన్న కారును ఢీ కొట్టగా బైక్‌పై నుంచి నరేందర్, తుకారాం కింద పడిపోగా వారి ఇరువురికి తలకు ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియాకు తరలించారు.

దేవీనవరాత్రి ఉత్సవ కమిటీ ఎన్నిక

కులకచర్ల, సెప్టెంబర్ 22 : మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో ఆదివారం దేవీనవరాత్రి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా జంగం మల్లయ్యగౌడ్, ఉపాధ్యక్షుడిగా ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా బాల్‌రెడ్డి, కోశాధికారిగా మందుల శంకర్, కార్యవర్గ సభ్యులుగా రఘు, అంజిలయ్య, కురుంపల్లి నర్సిం హులు, శ్రీనివాస్, విజయ్‌కుమార్, గోపాల్‌నాయక్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సలహాదారులు యాదయ్య, వెంకటేశ్, మల్లయ్య, మొగులయ్య, నరేశ్, చిన్నయ్య, రాములు, రాంజీ, రాంచంద్రయ్య, కిష్టయ్య, డి. నర్సిం హులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం..

కొడంగల్, సెప్టెంబర్ 22 : రక్తదానం ప్రాణదానంతో సమానమని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక షాబజార్‌లో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంటుందన్నారు. రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడినంత భాగ్యం కలుగుతుందన్నారు. అంతే కాకుండా రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తితో శరీరం నూతనోత్తేజాన్ని పొందుతుం దన్నారు. కార్యక్రమంలో మిలాద్ కమిటీ సభ్యులు, మైనార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై విద్యార్థినులకు అవగాహన

విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

మర్పల్లి, సెప్టెంబర్ 22: మండల కేంద్రంలోని బాలికల హాస్టల్‌లో ఆదివారం సాధన సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైల్డ్‌లైన్ యాదయ్య, వార్డెన్ తుల్జారాం గౌడ్ మాట్లాడుతూ 18 ఏండ్లు నిండని అమ్మాయిలకు 21 ఏండ్లు నిండని అబ్బాయిలకు వివాహాలు చేయకూడదన్నారు. దీనిపై విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ఏఎస్సై మల్లేశం మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు చేసినా, ఎలాంటి ఘటనలు జరిగినా 1098 కి లేదా 100కు సమాచారం అందించాలని సూచించారు..

తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలి

ధారూరు, సెప్టెంబరు 22: ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలంటే తరగతి ఒక ఉపాధ్యాయుడు తప్పకుండా ఉండాలని పీఆర్‌టీయూ మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీనివాస్, మాణిక్యం, మల్లికార్జున్ ఆదివారం ఓ ప్రకటన లో తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన వర్క్ అడ్జెస్ట్ మెంటు జీవో లోని మార్గదర్శలను సవరించాలని వారు కోరారు.ప్రాథమిక స్థాయి పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలంటే తరగతికి ఒక ఉపాధ్యాయుడు తప్పకుండా ఉండాలన్నారు. పాఠశాలలో ఒకరు, ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటే ఒక్క రోజు 18 పీరియడ్స్ ఉంటాయని, 18 పీరియడ్స్ బోధించడం చాలా కష్టమైన పని అని తెలిపారు. ఈ విధంగా చేస్తే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురవుతారన్నారు.మార్గదర్శకాలను పరిశీలన చేసి సవరించాలన్నారు. ప్రభుత్వం డీఎస్సీ ఫలితాలను విడుదల చేసి ఖాళీగా ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలన్నారు.

చరుకుగా బీజేపీ సభ్యత్వ నమోదు..

పెద్దేముల్, సెప్టెంబర్ 22:మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు హరీశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యూ.రమేశ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్,కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, కార్యవర్గ సభ్యులు సందీప్‌కుమార్, భూమే నర్సింహా, శంకర్, జి. రవీందర్, సాయి కుమార్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యను పరిష్కరించాలి

మురుగు నీటి గుంటను చూపిస్తున్న సీపీఎం నాయకులు

పరిగి, సెప్టెంబర్ 22 :పరిగి పట్టణంలోని బాలాజీనగర్‌లో ఇళ్ల మధ్య మురికినీటి గుంట సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.వెంకటయ్య డిమాండ్ చేశారు. బాలాజీనగర్‌లో ఆదివారం సీపీఎం నాయకుల బృందం పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల మధ్య మురికినీటి గుంటతో దోమలు, దుర్వాసనతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. ఈ విషయం పలుమార్లు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కరించడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా వెంటనే సమస్య పరిష్కరించాలని, లేనియెడల ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సత్యయ్య, రఘురామ్, రాంచంద్రయ్య, ప్రశాంత్, అశోక్, బలరాం, ఆనంద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ధారూరు, సెప్టెంబర్ 22: వాహనదారులు నంబరు ప్లేట్ లేని వాహనాలను నడపరాదని ధారూరు ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్ హెచ్చరించారు. ఆదివారం ధారూరు మండల కేంద్రంలో వాహనాల తనిఖీలలో భాగంగా నంబరు ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలకు జరిమానా వేసి, వాహనదారులతో కొత్తగా నెంబరు ప్లేట్‌ను అమర్చుకోవాలని తెలిపారు. నెంబరు ప్లేట్ లేని వాహనాలను నడపకూడదన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఉన్నారు.